కథ

# మొరటోడు

రాత్రి ఎనిమిది గంటలు.

''రేయ్! మొరటోడా!'' ఇంటికెళ్ళబోతున్న శివుణ్ని పిలిచారు భూషణం గారు. శివుడు ఆయన దగ్గరకు వచ్చాడు.

అప్పుడే పరుగున అక్కడికొచ్చిన భూషణంగారి భార్య జానకమ్మ–

''అన్నీ సిద్ధం చేశాను. వంటలు చేయటమే ఆలస్యం. ఈ పిండివంటలన్నీ చేయాలంటే ఏ వేళవుతుందో ఏమో! పక్కింటి వదినగారిని సాయం తీసుకువస్తా! కాస్త పిల్లి వెళ్లకుండా వంటగదివైపు ఓ కన్నేసి వుంచండి'' అని చెప్పి బయటకు నడిచింది.

వయస్సు పై బడినా, కొడుకొస్తున్నాడన్న ఆనందంతో, నూతన యవ్వనాన్ని నింపుకుని పరుగులు తీస్తున్న భార్యను చూసి ముసిముసిగా నవ్వుకుంటూ, శివుడివైపు చూసి మీసం మెలివేస్తూ–''అబ్బాయి అమెరికా నుంచి వస్తున్నాడని చెప్పాను గుర్తుందా? రేపు ఉదయమే తెల్లారక మునుపేరా! స్టేషన్‌కెళ్ళాలి. లగేజీ అవీ వుంటాయి'' చెప్పారు భూషణంగారు.

ఆయన కంఠంలో సంతోషం దాగడంలేదు.

''అలాగే అయ్యగోరూ!'' అంటూ వెళ్లిపోయాడు శివుడు.

తెల్లగా తెల్లవారింది. భూషణంగారింట్లో రకరకాల పిండివంటలు సిద్ధమయిపోయాయి. ఇంటి ముందు మామిడి తోరణాలు, వాకిట ముత్యాల ముగ్గులు. మనసు ముంగిట సంతోష విన్యాసం. సంవత్సరాల తర్వాత కొడుకు రాక ఆ ముసలి ప్రాణాలకు పండుగలా వుంది. కొడుకును చూడబోతున్నామన్న ఆనందం వారిని నిలువనీయటంలేదు.

''ఈ మొరటోడ్ని చీకటి విప్పకముందే రారా! స్టేషన్‌కెళ్ళాలని ఒకటికి రెండుసార్లు చెప్పా! వీడేంటి రాలేదు!'' కాలుగాలిన పిల్లిలా అటూఇటూ తిరుగుతూ, కండువా సరిచేసుకుంటూ అన్నారు భూషణంగారు.

''మరిచిపోయాడో ఏంటో! ఎలాగూ స్టేషన్‌కు వాడింటి ముందు నుంచే వెళ్లాలిగా! వెళ్తూ పిల్చుకు వెళ్దాం పదండి'' అంది జానకమ్మ.

''అలాగే పద'' అంటూ ఇంటికి తాళంవేసి బయలుదేరారు భూషణంగారు.

శివుడిది పెంకుటిల్లు. వెల్లవెరిసి, పొగచూరిన గోడలు, ఓ వారగా నులకమంచం మీది కంబళిపై పడుకుని వుంది ముసలావిడ. శివుడు ఆమె కాళ్ళు వత్తుతూ వున్నాడు. గుమ్మం దగ్గర అలికిడికి తలెత్తి చూశాడు.

''రండయ్య గోరూ! రండమ్మగోరూ! కూర్చోండి'' అంటూ తక్కున లేచి గోడవారగా వున్న మంచాన్ని వంచి రగ్గు పరిచాడు.

''మేమేం కూర్చొని బాతాఖానీ కొట్టడానికి రాలేదు. అబ్బాయి అమెరికా నుంచి వస్తున్నాడు. లగేజీ అవీ వుంటాయి. స్టేషన్‌కెళ్ళాలి. రమ్మని చెప్పాగదా! వస్తానని చెప్పి ఇక్కడ మీ అమ్మకు కాళ్ళొత్తుతూ కూర్చున్నావేంరా మొరటోడా?'' గయ్యిమన్నారు భూషణంగారు.

''తప్పయిపోనాదండయ్యగోరూ! రాత్రి వచ్చేసరికి అమ్మకు ఒళ్ళంతా కాలిపోతోంది. పైగా కడుపునొప్పి, ఒళ్ళు నొప్పులు. డాక్టర్‌కి చూపించా! ఇప్పుడు కొంచెం తగ్గినాది. కాళ్ళునొప్పులని మూల్గుతుంటే కాళ్ళు పడతండా. అమ్మకిలా వుంటే ఎలా వచ్చేది'' అన్నాడు శివుడు.

''తెల్లవార్లూ మంచం దగ్గరే కూర్చుని మేలుకుని వుండిపోయాడయ్యా! చెబితే వినిపించుకోడు పిచ్చిసన్నాసి'' చెప్పింది ముసలావిడ.

''మీ అమ్మకు ఏం ఫర్వాలేదు. బేగిన వద్దువురా!'' అంటూ బలవంతంగా శివుణ్ని లేవదీశారు భూషణంగారు.

తల్లి చేత మందులు మింగించి, భూషణం వెంట బయలుదేరాడు శివుడు.

★★★

హేమంత్ అమెరికా నుంచి వచ్చాడు. వచ్చేవాడు ఒక్కడూ రాలేదు. మేరేజ్ చేసుకున్నానంటూ ఓ అమ్మాయిని వెంట తీసుకొచ్చాడు.

ఇంట్లో ఒక్కమాట కూడా చెప్పకుండా వివాహం చేసుకున్నందుకు భూషణం దంపతులు బాధపడ్డారు.

'ఈ కాలం పిల్లలు' అని బలవంతంగా మనసును సరిపెట్టుకున్నారు.

హేమంత్‌ను అమెరికా విశేషాలడిగారు భూషణంగారు. ఏదో ముక్తసరిగా సమాధానం రెండు మాటల్లో చెప్పాడు.


ఊళ్లో విశేషాలు, మంచిచెడ్డలడిగితే చెప్పాలని ఎదురుచూసిన జానకమ్మ ఆశ నిరాశయింది. కొడుకు తన ఉద్యోగ విషయాలు, అక్కడి విశేషాలు గంటల తరబడి చెబుతుంటే, ఉత్సాహంగా మాటలు కలుపుతూ గడపాలనుకున్న వారికి, తమను మొరటు జీవులుగా చూస్తూ, పెద్దగా ఏమీ మాట్లాడక, కోడలు పిల్లతో బాతాఖానీ కొడుతూ కూర్చోవటం అశనిపాతంలా మనసును గాయపరిచింది.

హేమంత్ వచ్చి రెండు రోజులైంది. చుట్టుప్రక్కలవారు పలకరిస్తే కలుపుగోలుతనంగా మాట్లాడక స్టైల్‌గా రెండు మాటలు మాట్లాడి పంపించాడు.

మూడవ రోజు అమెరికా వెళ్లాలంటూ ప్రయాణం కట్టాడు.

''అదేంటిరా! పది రోజులపాటు వుంటావనుకుంటే అప్పుడే వెళ్తానంటావ్. వెళ్తే రెండు సంవ

''అదేంటిరా! పది రోజులపాటు వుంటావనుకుంటే అప్పుడే వెళ్తానంటావ్. వెళ్తే రెండు సంవత్సరాలు రావు. నీవు వచ్చావని బంధువులందరికీ ఈ రోజే ఫోన్ చేసి చెప్పాను. వీలు చూసుకుని రేపోమాపో వచ్చేస్తారు. ఓ నాలుగు రోజులన్నా వుండివెళ్ళు'' బాధ పడ్డారు భూషణంగారు.



త్స
రాలు రావు.

నీవు వచ్చావని బంధువులందరికీ ఈ రోజే ఫోన్ చేసి చెప్పాను. వీలు చూసుకుని రేపో మాపో వచ్చేస్తారు. ఓ నాలుగు రోజులన్నా వుండివెళ్ళు'' బాధ పడ్డారు భూషణంగారు.

''ఈ ఊళ్లో నాకేమీ టైంపాస్ కావటం లేదు. ఈ రెండు రోజులూ రెండు యుగ వున్నాయి. తనూ వెళ్దామంటోంది. సెలవ ఇంకా మూడు రోజులు మాత్రమే వున్నా చెప్పాడు హేమంత్.

''అదేం మాటలురా! పుట్టి పెరిగిన ఇక్కడ బాగుండకపోవటమేంటి? అమా నచ్చచెప్పు'' అంది జానకమ్మ.

''అబ్బాయిగోరూ! ఓ నాలుగు రోజు వెళ్ళండి, అయ్యగోరికి, అమ్మగోరికి మీ మనసు చల్లగుంటది. కలిసి నాలుగు లుంటే తుప్తి పడతారు'' అన్నాడు శివుడు

''నీ పని నువ్వు చూసుకోపోరా! పెద్ద చ్చావు'' ఛీదరించుకున్నాడు హేమంత్.

తల వంచుకుని వెళ్లిపోయాడు శివుడు

కొడుకూ, కోడలూ వెళ్ళిపోవ ప్రయాణమవుతూంటే భూషణం, జా గారి మనసు మనసులో లేదు.

'కొడుకు కోసం ఎన్ని పిండి వంటలు చేసింది తను. పది రోజులపాటు వుండి, చిన్నప్పటిలా కబుర్లు చెబుతూ, విశేషాలు

రిస్తూ– తన చేతి వంటలు రుచి చూస్తూ గడుపుతాడని ఎంత ఆశపడింది తను. సంవత్సరాల తర్వాత వచ్చాడు. వచ్చినప్పటి నుంచి చూస్తోంది. ఏవో రెండు మాటలు మాట్లాడాడు. కోడలు పిల్లతో గదిలో కూర్చుని గంటల తరబడి కబుర్లు చెబుతున్నాడు. తనతో కలిసి కొద్దిసేపు గడిపితే...ఏం' జానకమ్మ మనసు వేదనతో నిండిపోయింది.

**డి.కె.చదువులబాబు**

భూషణం గారి మెదడులో ఆలోచనలు పోటెత్తిన సంద్రంలా కదులుతున్నాయి. మనసు విషం తాగిన కుందేలు పిల్లలా గిజగిజలాడుతోంది.

'హేమంత్ అమెరికా నుంచి వచ్చాడని బంధువుల ఊర్లకు ఫోన్ చేసి మరీ చెప్పాడు తను. సంవత్సరాల తర్వాత వచ్చాడు. ఈరోజో, రేపో వాడ్ని చూడటానికి వస్తారు. ఆ విషయం చెప్పినా వీడు పట్టించుకోడేం' ఆలోచనలతో పిచ్చివారవుతున్నారు భూషణంగారు.

వారి ఆలోచనలతో, బాధతో ని ...త్తం లేకుండా హేమంత్ ప్రయాణమయ్యాడ...

''హేమంత్ వచ్చాడని ఫోన్ చేసి చె...ప్పు. ఏడీ అని అడిగితే వచ్చినోళ్ళకు ఏం చెప...రా! రెండ్రోజులాగి వెళ్ళు'' కొడుకును ఆ...గానికి చివరి ప్రయత్నంగా అన్నారు భూషణం...ు.

''సెలవుల్లేవు. వెళ్ళిపోయాడని చెబితే ...ంప లేమీ మునిగిపోవు'' అంటూ విసురుగా ...యు టకు నడిచాడు.

స్టేషన్ దాకా వెళ్ళి ట్రైన్ ఎక్కి...ారు భూషణం దంపతులు. అక్కడికి చేరగా... ఫోన్ చేయమని మరీమరీ చెప్పారు.

స్టేషన్ నుంచి వస్తుంటే ఓ పిల్లవాడు ప...గున వచ్చి శివుడి అమ్మకు సీరియస్‌గా వుండ... శివు డికి చెప్పాడు. శివుడు పరుగున ఇల్లు ...రుకు న్నాడు. కడుపునొప్పితో విలవిలలాడ...ున్న ముసలావిడను హాస్పిటల్‌లో చేర్చాడు. ...క్టర్ ఆపరేషన్ చేయాలన్నాడు. ఆరువేల దా... ఖర్చ వుతుందన్నాడు. శివుడు పరుగున భూ...ంగా రింటికి వెళ్లాడు.

''అయ్యగోరూ! అమ్మకు కడ...ులో వుండు. ఆపరేషన్ చేయాలట. నే దా...కున్న డబ్బివ్వండి'' ఆతృతగా అడిగాడు.

భూషణంగారు డబ్బు తెచ్చి ఇచ్చారు.

''అమ్మను దగ్గరుండి చూసుక...ాలి. కొన్నాళ్లు పనిలోకి రాలేనయ్యా'' అని చె... వెళ్లి పోయాడు శివుడు.

హేమంత్ వెళ్ళి పది రోజులు కావస...ంది. ఫోన్ రాలేదు.

''అసలే కాలం బాగాలేదు. ఓసారి ఫ... చేసి రండి! అబ్బాయి ఎలా వున్నాడో'' అం... జాన కమ్మ. ఆమె మాటల్లో ఆందోళన ధ్వనిం...ది.

భూషణంగారు వెళ్ళి అమెరికాకు ఫోన్ చేశారు. ఫోన్ ఎవరూ ఎత్తలేదు, హేమం... పని చేసే ఆఫీసుకి ఫోన్ చేస్తే తెలిసింది- ''హే...ంత్ నెల రోజులు లీవ్ పెట్టి ఇండియా వెళ్ళాడని''

ఆ మాట భూషణంగారి గుండెల్లోకి బుల్లెట్‌లా దూసుకెళ్ళింది. భారంగా ఇల్లు చేరాడు.

''ఏమండీ! అబ్బాయితో మాట్లాడారా? ఏమన్నాడు? ప్రయాణం బాగా జరిగిందటనా?'' భర్త కోసమే ఎదురుచూస్తున్న జానకమ్మ ఆతృతగా ప్రశ్నల వర్షం కురిపించింది.

మాటరాక ఓ క్షణం తడబడ్డారు భూషణంగారు.

'నెల రోజులు లీవ్ పెట్టి వచ్చి లీవ్ లేదని అబద్ధమాడి అమెరికా చేరకుండా తనకు దూరంగా ఇండియాలోనే వున్నాడని చెబితే ఏమన్నా వుందా? ఆ అమాయకురాలి గుండె ఆగిపోదూ!'

''ఆ...మాట్లాడాను. క్షేమంగా చేరాడట. ప్రయాణం బాగా జరిగిందన్నాడు'' చెప్పారు భూషణంగారు గొంతు సర్దుకుని.

జానకమ్మ తృప్తిగా నిట్టూర్చింది.

భూషణంగారయితే అసలు విషయం దాయగలిగారు కానీ హేమంత్‌ను గూర్చిన నిజం ఇంకో వైపు నుంచి జానకమ్మ చెవికి చేరింది. అదీ కళ్యాణ్ రూపంలో.

భూషణంగారి పక్కింటి కుర్రాడైన కళ్యాణ్ పనిమీద హైద్రాబాద్ వెళ్ళివచ్చాడు. రాగానే జానకమ్మతో చెప్పాడు- ''పిన్నీ! హైద్రాబాద్‌లో నేను దిగిన లాడ్జిలోని పక్క గదిలో మన హేమంత్ కనిపించాడు. మాట్లాడాను'' అని.

జానకమ్మ గుండె చివుక్కుమంది. శతసహస్ర బాణాలు శరీరమంతా దిగబడినట్లయింది. కన్నపేగు కదిలిపోయింది. గుండెల్లో అగ్నిపర్వతాన్ని దాచుకుని, అబద్ధమాడిన భర్త గుర్తొచ్చాడు. కళ్ళ వెంట కన్నీళ్ల ధారలు కట్టాయి.

కొడుకు హైదరాబాద్‌లో వున్నాడని తెలిసి భూషణంగారు విలవిలలాడారు.

కొడుకు ఆలోచనలతో పరధ్యానంగా ప... బాత్‌రూమ్‌లో. కాలుజారి ఆరోజు రాత్రి జానకమ్మ కాలు విరిగింది. హాస్పిటల్‌లో చేర్చారు. కాలు నొప్పితో ఆమెకి జ్వరం తగిలింది. ఒళ్ళు పెనంలా కాలిపోతోంది. 'హేమంత్ ...హేమంత్' అంటూ జానకమ్మగారు కలవరించసాగారు. డాక్టర్ హేమంత్‌ను పిలవమన్నాడు.

కళ్యాణ్ సాయంతో హైద్రాబాద్‌లోని హేమంత్ వున్న లాడ్జికి ఫోన్ చేశారు భూషణంగారు.

హేమంత్ లైన్‌లోకొచ్చాడు. భూషణంగారు చెప్పిందంతా విన్న తర్వాత- ''కాలుదేముంది డాడీ! అదే తగ్గిపోతుంది. పదిరోజుల క్రితమే కదా వచ్చి వెళ్లాను. లీవ్ లేదు. రేపే అమెరికా వెళ్తున్నాం. అవసరమయినప్పుడు, తప్పనిసరి అయితే ఫోన్ చేయండి'' అంటూ ఫోన్ పెట్టేశాడు.

హేమంత్ చివరి మాటలకు అర్థమేంటో ఆయనకు స్ఫురించింది. హాస్పిటల్‌వైపు నడిచారు.

''హేమంత్... హేమంత్... బాబూ హేమంత్'' కలవరిస్తున్నారు జానకమ్మగారు. మంచం దగ్గర శివుడు కూర్చుని వున్నాడు.

''మీ అమ్మకు ఆపరేషన్ చేశారన్నావుగా! ఇప్పుడెలా వుందిరా శివా!'' అడిగారు భూషణంగారు.

ఎప్పుడూ 'మొరటోడా' అని పిలిచే భూషణంగారు శివుడిని పేరుపెట్టి పిలవడం అదే మొదటిసారి.

''అమ్మ బావుందయ్యగోరూ! ఆరోగ్యంగా తిరుగుతోంది'' చెప్పాడు శివుడు.

'ఎవరు మొరటోడు, శివుడా? హేమంతా?' ఆయన మనస్సు ప్రశ్నిస్తోంది.

★

